తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

ఆదివారం

11 ఫిబ్రవరి 2024

సంపుటి: 01

సంచిక: 254

పేజీలు: 8

వెల రూ.5.00

Epaper: www.tharangalu.com

Published From:Hyderabad, Circulated to: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,Sangareddy,Warangal,Kurnool,Kadapa, Amaravathi,Krishna

# తెలంగాణ బడ్జెట్

# 2,75,891 కోట్లు

ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టిన ఉప ముఖ్యమంత్రి



- నిరుద్యోగులకు శుభవార్త బడ్జెట్లో టీఎస్‌పీఎస్సీకి రూ.40 కోట్లు కేటాయింపు
- యువకులను రెచ్చగొట్టడం కాదు. అక్కున చేర్చుకుంటాం
- జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలను భర్తీ చేస్తాం
- త్వరలో 15 వేల కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ

2 లో





## మానవజాతి అతిపెద్ద సంక్షోభాన్ని ఎదుర్కొన్నది

- ఐదేళ్లు దేశంలో సంస్కరణలు, పనితీరు, పరివర్తనతో సాగాయి
- ఉమ్మడి కృషితో 17వ లోక్‌సభలో 97శాతం పని జరిగింది
- ఇంతటి విజయం సాధించిన ఎంపీలందరికీ కృతజ్ఞతలు
- ప్రధాని నరేంద్ర మోదీ

**న్యూఢిల్లీ:** మానవజాతి ఈ శతాబ్దంలోనే అతిపెద్ద సంక్షోభాన్ని ఎదుర్కొన్నదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల చివరిరోజున ప్రధాని లోక్‌సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లు మిగతాది 2లో

## మరో ఆరు నోటిఫికేషన్లు జారీ

- వరుస ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేస్తోన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం

**తరంగాలు/ అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వరుస ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేస్తోంది. కొత్తగా వేర్వేరు కేటగిరీల్లో 33 ఉద్యోగాల భర్తీకి ఏపీపీఎస్సీ మరో ఆరు నోటిఫికేషన్లు జారీ చేసింది. కాలుష్య నియంత్రణ మండలిలో అనలిస్ట్ గ్రేడ్-2 కింద 18 పోస్టులు, టౌన్ కంట్రీ ప్లానింగ్ సర్వీస్‌లో 7 అసిస్టెంట్ మిగతాది 2లో

## కలకలం రేపుతున్న డయేరియా

- కలుషితమైన నీళ్లు తాగి మహిళ మృతి
- చికిత్స పొందుతున్న మరో 10 మంది

02లో..

## బడ్జెట్ నిరాశజనకంగా ఉంది



- సీఎం రేవంత్‌వి బుడ్డర్‌ఖాన్ మాటలు
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**తరంగాలు/ హైదరాబాద్:** తెలంగాణ సర్కారు ఇవాళ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ నిరాశజనకంగా ఉందని రాష్ట్ర మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. సికింద్రాబాద్‌లో శనివారం జరిగిన సనత్‌న గర్ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావే శంలో కేటీఆర్ మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు రూ.1.25 లక్షల కోట్లు అవసరమవుతాయని, మిగతాది 2లో

## బడ్జెట్‌పై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శ



**తరంగాలు/ హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. ఇది బడ్జెటేనా అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ మేరకు శనివారం విడుదల చేసిన ప్రకటనలో కాంగ్రెస్ మోసం బహిర్గత మైందని ఆరోపించారు. వరంగల్‌లో నిర్వహించిన రైతు డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉండకుండా అది చిత్తు కాగితమేనని నిరూపిస్తూ కాంగ్రెస్ బడ్జెట్ ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. వ్యవసాయానికి రూ.19,746 కోట్లు కేటాయించిన ప్రభుత్వం రైతుబంధు , రైతు రుణమాఫీ, పంట బీమా, రైతు బీమా, వడ్డీ లేని మిగతాది 2లో

## కొట్టుకొచ్చాయా... లేక కొట్టి చంపేశారా..?

- సముద్రంలో కొట్టుకొస్తున్న మృతదేహాలు



**రామాపురం :** బాపట్లజిల్లా వాడరేవు, రామాపురం సముద్రతీరాల్లో రెండు రోజుల వ్యవధిలో రెండు మృతదేహాలు కొట్టుకొచ్చాయి.. కొట్టుకొచ్చాయా..? లేక కొట్టి చంపేశారా..? అన్న అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి.. మృతదేహాలపై గాయాలు ఉండటం ఈ అనుమానాలకు మరింత ఊతమిస్తున్నాయి. దీంతో పోలీసులు అనుమానాస్పద మృతి కింద కేసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. చీరాల మండల పరిధిలోని వాడరేవు సముద్ర తీరంలో మూడు రోజుల క్రితం ఓ గుర్తు తెలియని మృతుదేహం ఒడ్డుకు మిగతాది 2లో

## ఎన్నికలలోపు పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)ని అమలు చేస్తాం

- 400లకు పైగా సీట్లు ఖాయం..
- దేశ విభజనకు ఆ పార్టీయే కారణం..
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా

**న్యూఢిల్లీ,** దేశంలో సీఏఏ అమలు చేయడంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా కీలక ప్రకటన చేశారు. రానున్న లోక్‌సభ ఎన్నికలలోపు పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)ని నోటిఫై చేసి అమలు చేస్తామని అమిత్ షా తెలిపారు. ఈ చట్టాన్ని డిసెంబర్ 2019లో పార్లమెంట్ ఆమోదించిందని. ఎవరి పౌరసత్వాన్ని హరించదన్నారు. బంగ్లాదేశ్, పాకిస్తాన్ సహా ఇతర దేశాల నుంచి వచ్చిన శరణార్థులకు పౌరసత్వం అందించే చట్టం అని పేర్కొన్నారు అమిత్ షా. గ్లోబల్ బిజినెస్ సమ్మిట్ 2024లో పాల్గొన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా.. సీఏఏ సహా అనేక పొలిటికల్ అంశాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి 370 సీట్లు, ఎన్డీయేకు 400కు పైగా సీట్లు వస్తాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా విశ్వాసం వ్యక్తం చేశారు.ఈసారి 400కు పైగా సీట్లు సాధించి ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ఎన్డీయే వరుసగా మూడోసారి



ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుందని అన్నారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై సస్పెన్స్ ఏమీ లేదని.. ఈసారి కాంగ్రెస్, దాని మిత్ర పక్షాలన్నీ విపక్ష స్థానంలోనే ఉంటాయన్నారు.జమ్మూ కాశ్మీర్‌లో రాజ్యాంగంలోని ఆర్టికల్ 370ని తమ ప్రభుత్వం రద్దు చేసిందని.. ఈ కారణంగానే దేశ ప్రజలు బీజేపీకి 370 సీట్లు, ఎన్డీయేకు 400కు పైగా సీట్లు ఇచ్చి ఆశీర్వదిస్తారని ధీమా వ్యక్తం చేశారు అమిత్ షా. జయంత్ చౌదరి నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్ దళ్ (ఆర్ఎల్డి), శిరోమణి అకాలీదళ్ (ఎస్ఎడి), మరికొన్ని ప్రాంతీయ పార్టీలు జాతీయ ఎన్డిఏ మిగతాది 2లో



## కలకలం సృష్టిస్తున్న విద్యార్థిల ఆత్మహత్యలు

- నారాయణ కాలేజీ విద్యార్థి ఆత్మహత్య
- ఆందోళనకు దిగిన అఖిల భారత విద్యార్థి సంఘం ( ఏబీవీపీ) నాయకులు
- కాలేజీ గుర్తింపును రద్దు చేయాలంటూ డిమాండ్

**తరంగాలు/ హైదరాబాద్ :** నారాయణ విద్యాసంస్థకు చెందిన మరో విద్యార్థి ఆత్మహత్య చేసుకుని ప్రాణం తీసుకున్నాడు. మార్కులు తక్కువ వచ్చాయని మాదాపూర్ నారాయణ కాలేజీలో ఓ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ షాకింగ్ ఘటన హైదరాబాద్‌లోని మాదాపూర్ అయ్యప్ప సొసైటీలోని రామానుజన్ క్యాంపస్ నారాయణ కాలేజీలో శనివారం మిగతాది 2లోమిగతాది

# తెలంగాణ బడ్జెట్ రూ.2,75,891 కోట్లు

**తరంగాలు/ హైదరాబాద్:** ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. మొత్తం రూ.2,75,891కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. అందులో రెవెన్యూ వ్యయం రూ.2,01,178 కోట్లు కాగా.. మూలధన వ్యయం రూ.29,669 కోట్లుగా పేర్కొన్నారు. బడ్జెట్‌లో నిరుద్యోగులకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శుభవార్త చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగ పరీక్షలను నిర్వహించే టీఎస్‌పీఎస్సీకి బడ్జెట్‌లో రూ.40 కోట్లు కేటాయించినట్టు మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ.. "యువకులను రెచ్చగొట్టడం కాదు. అక్కున చేర్చుకుంటాం. వారికి ఆసరాగా ఉంటాం ఆదుకుంటాం. జాబ్ క్యాలెడర్ ప్రకారం ఉద్యోగాలను భర్తీ చేస్తాం. త్వరలోనే మెగా డీఎస్సీ ఉంటుంది. త్వరలో 15 వేల కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ చేసి, నియామక పత్రాలు ఇస్తాం. గ్రూప్ -1లో 64 ఉద్యోగాలని చేర్చి భర్తీ చేయబోతున్నాం. గత పదేళ్లలో బీఆర్ఎస్ సర్కార్ గ్రూప్ -1 ఉద్యోగాలను ఇవ్వలేదు." అని అన్నారు.

- మొత్తం బడ్జెట్‌లో శాఖల వారిగా నిధుల కేటాయింపుల వివరాలు..



ఆరు గ్యారెంటీ పథకాల అమలు కోసం రూ.53,196 కోట్లు
పరిశ్రమల శాఖకు రూ. 2543 కోట్లు
ఐటీ శాఖకు రూ.774 కోట్లు.
పంచాయతీ రాజ్ శాఖకు రూ.40,080 కోట్లు
పురపాలక శాఖకు రూ.11692 కోట్లు
మూసీ రివర్ ఫ్రాంట్‌కు వెయ్యి కోట్లు
వ్యవసాయ శాఖకు రూ.19746 కోట్లు
ఎస్సీ, ఎస్టీ గురుకుల భవన నిర్మాణాల కోసం రూ.1250 కోట్లు
ఎస్సీ సంక్షేమానికి రూ.21874 కోట్లు
ఎస్టీ సంక్షేమానికి రూ.13013 కోట్లు
మైనార్టీ సంక్షేమానికి రూ.2262 కోట్లు
బీసీ సంక్షేమం, బీసీ గురుకుల భవనాల నిర్మాణం కోసం రూ.1546 కోట్లు.
బీసీ సంక్షేమానికి రూ.8 వేల కోట్లు
విద్యా రంగానికి రూ.21389 కోట్లు.
తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు రూ.500 కోట్లు.
యూనివర్సిటీల్లో సదుపాయాలకు రూ.500 కోట్లు
వైద్య రంగానికి రూ.11500 కోట్లు
విద్యుత్ - గృహ జ్యోతికి రూ.2418కోట్లు.
విద్యుత్ సంస్థలకు రూ.16825 కోట్లు.
గృహ నిర్మాణానికి రూ.7740 కోట్లు.
నీటి పారుదల శాఖకు రూ.28024 కోట్లు కేటాయించారు.

## మానవజాతి అతిపెద్ద సంక్షోభాన్ని ఎదుర్కొన్నది

- మొదటి పేజీ తరువాయి

దేశంలో సంస్కరణలు, పనితీరు, పరివర్తనతో సాగాయన్నారు. సంస్కరణలు తీసుకురావడం, పనులు చేయడం, కళ్ల ముందు మార్పు రావడం చాలా అరుదు అన్నారు. 17వ లోక్‌సభకు అవసరమైన ఆశీర్వాదాలను దేశం కొనసాగిస్తుందని తాను విశ్వసిస్తున్నానన్నారు. గతంలో లోక్‌సభ స్పీకర్‌గా వ్యవహరించిన సుమిత్రా మహాజన్ పలు సందర్భాల్లో సరదాగా మాట్లాడే వారని.. ప్రస్తుత స్పీకర్ ఓం బిర్లా ముఖం ఎప్పుడూ నవ్వుతూ కనిపిస్తుందన్నారు. అనేక సందర్భాల్లో స్పీకర్ సభను స్ఫూర్తివంతంగా నడిపించారన్నారు. ఓపికగా, విజ్ఞతతో సభను నడిపించారని.. అందుకు రుణపడి ఉంటానన్నారు. ప్రధాని మోదీ ఐదేళ్లలో మానవ జాతి ఈ శతాబ్దంలోనే అతిపెద్ద సంక్షోభాన్ని ఎదుర్కొందన్న ఆయన.. ఎవరు బతుకుతారు.. ఎవరు బతకగలరు.. ఎవరైనా ఎవరినైనా కాపాడగలరో లేదో.. అనే పరిస్థితి ఎదురైందంటూ కరోనా పరిస్థితులను గుర్తు చేశారు. అలాంటి పరిస్థితుల్లో సభకు రావడం కూడా రిస్క్‌తో పని అన్న ప్రధాని.. ఆ సమయంలోనూ సభా కార్యక్రమాలను నిర్వహించారంటూ ప్రశంసించారు. కొవిడ్ సమయంలో ఎంపీ ఫండ్స్‌ను విడిచిపెట్టే ప్రతిపాదన వచ్చిన సమయంలో ఏకగ్రీవంగా మద్దతు తెలిపారంటూ కృతజ్ఞతలు తెలిపారు. దేశ ప్రజలకు సానుకూల సందేశం ఇవ్వాలని, సమాజానికి విశ్వాసం కల్పించేందుకు ఎంపీలు తమ జీతాలను 30శాతం తగ్గించాలని నిర్ణయించారన్నారు. కొత్త పార్లమెంటు భవనం కావాలని అందరూ చర్చించుకున్నారని.. కానీ మీ నాయకత్వమే ఈ పనిని ముందుకు తీసుకెళ్లిందన్న ఆయన.. దాని ఫలితమే నేడు దేశానికి కొత్త పార్లమెంటు భవనం వచ్చిందన్నారు. పార్లమెంటు కొత్త భవనంలో సెంగోల్‌ను వారసత్వ సంపదగా నిలిపేందుకు, స్వాతంత్ర్య తొలి క్షణాన్ని సజీవంగా ఉంచేందుకు కృషి చేశారన్నారు. ఇది భారతదేశం రాబోయే తరాలను స్వాతంత్ర్యం తొలినాటి క్షణాలతో ఎల్లప్పుడూ అనుబంధంగా ఉంచుతుందన్నారు. ఇది దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు స్ఫూర్తినిస్తుందన్నారు. అందరి ఉమ్మడి కృషితో 17వ లోక్‌సభలో 97శాతం పని జరిగిందని.. ఇది స్వతహాగా సంతోషించదగ్గ విషయమన్నారు. ఏడు సెషన్లు 100 శాతం కంటే ఎక్కువ ఉత్పాదకతను కలిగి ఉన్నాయని.. రాత్రంతా మేల్కొని కూర్చుని ప్రతి ఎంపీ అభిప్రాయాలను ప్రభుత్వం దృష్టిలో ఉంచుకునే ప్రయత్నం చేశారన్నారు. ఇంతటి విజయం సాధించిన ఎంపీలందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.

## కొట్టుకొచ్చాయా... లేక కొట్టి చంపేశారా..?

- మొదటి పేజీ తరువాయి

కొట్టుకొచ్చింది. మృతదేహాన్ని చూసిన మత్స్యకారులు పోలీసులకు సమాచారం అందించారు. ఒడ్డుకు కొట్టుకొచ్చిన మృతదేహం వయస్సు సుమారు 50 ఏళ్లు ఉంటాయని అంచనా వేస్తున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీరాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎక్కడో చంపి ఇక్కడకు తీసుకొచ్చి ఒడ్డుపై వేశారా? లేక సముద్రంలో పారేశారా..? అన్న కోణంలో విచారిస్తున్నారు. మృతదేహంపై ఉన్న గాయాలను బట్టి చూస్తే.. హత్య చేసి ఉంటారని అనుమానిస్తున్నారు. మరోవైపు, రెండు రోజుల క్రితం వాడరేవు పక్కనే ఉన్న రామాపురం సముద్రతీరంలో మరో వ్యక్తి మృతదేహం లభ్యం అయింది. ఈ మృతదేహం కూడా ఒడ్డుపై పడి ఉంది. మృతదేహాన్ని గమనించిన మత్స్యకారులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. విచారణ చేపట్టిన పోలీసులకు మృతదేహం చీరాల ప్రాంతానికి చెందిన న్యాయవాది చెన్నుపాటి నాగేశ్వరరావుదిగా గుర్తించారు. మృతుడు నాగేశ్వరరావు ఆత్మహత్య కు పాల్పడ్డాడా లేక ప్రమాదవశాత్తు చనిపోయాడా అన్నది తేలాల్సిఉంది.. నాగేశ్వరరావును కూడా ఎక్కడో చంపి ఇక్కడకు తీసుకొచ్చి పడేశారా అన్న కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీరాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## మరో ఆరు నోటిఫికేషన్లు జారీ

- మొదటి పేజీ తరువాయి

డైరెక్టర్ పోస్టులు, మెడికల్ ఎడ్యుకేషన్ సర్వీస్‌లో 4 లైబ్రేరియన్ పోస్టులు, ట్రైబల్ వెల్ఫేర్ సర్వీస్‌లో 1 అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టు, వెల్ఫేర్ ఆఫ్ డిఫరెంట్లీ ఎబుల్డ్ ట్రాన్స్‌జెండర్, సీనియర్ సిటిజన్ సర్వీస్‌లో అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టులు 2, భూగర్భ నీటిపారుదల శాఖలో అసిస్టెంట్ కెమిస్ట్ పోస్టు 1.. ఈ పోస్టుల భర్తీకి ఆరు నోటిఫికేషన్లు విడుదల చేసింది. మార్చి 19 నుంచి ఏప్రిల్ 8 వరకు కాలుష్య నియంత్రణ మండలిలో అనలిస్ట్ గ్రేడ్-2 పోస్టులకు దరఖాస్తులు స్వీకరించనుంది. ఈ నోటిఫికేషన్లకు సంబంధించిన ఇతర పూర్తి వివరాలు కమిషన్ వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవచ్చు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన రెవెన్యూ డివిజన్ కార్యాలయాల్లో పోస్టుల సంఖ్యను ప్రభుత్వం ఖరారు చేసింది. ఒక్కో కార్యాలయంలో క్యాడర్ స్ట్రెంత్ కింద 19 పోస్టులు కేటాయిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు కొత్తగా ఏర్పడిన రెవెన్యూ డివిజన్ కార్యాలయాలన్నింటిలో ఖాళీలను భర్తీ చేయనున్నారు. ఆంధ్రప్రదేశ్ సివిల్ అసిస్టెంట్ సర్జన్ల ఫలితాల విడుదల ఆంధ్రప్రదేశ్ సివిల్ అసిస్టెంట్ సర్జన్ల నియామక నోటిఫికేషన్ విడుదలైన సంగతి తెలిసిందే. ఈ పోస్టులకు సంబంధించి ఎంపిక చేసిన అభ్యర్థుల ప్రాథమిక జాబితాను ఏపీపీఎస్సీ శుక్రవారం (ఫిబ్రవరి 9) ప్రకటించింది. కాగా రాష్ట్ర ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ డిపార్ట్‌మెంట్‌లో పోస్టుల భర్తీకి 2022 సెప్టెంబరులో నోటిఫికేషన్ విడుదలైంది.

## బడ్జెట్‌పై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శ

- మొదటి పేజీ తరువాయి

పంటరుణాలు, విత్తనాభివృద్ధికి నిధులేవని ప్రశ్నించారు. కౌలు రైతులకు, రైతు కూలీలకు భరోసా ఇస్తామన్నారు. అవి నీటిమీద రాతలేనా అని ఆరోపించారు. ఆరు గ్యారంటీల్లో రైతులకు ఇచ్చిన గ్యారంటీ అమలుకానట్టేనని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ధోఖా చేసిందని వెల్లడించారు. బీసీ సబ్ ప్లాన్ చట్టబద్ధం చేస్తామని బీసీలను నిలువునా మోసం చేసిందని దుయ్యబట్టారు. గ్రామ పంచాయతీల బలోపేతం గురించి మాట్లాడటం.. దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని వివరించారు.
ప్రభుత్వ ఆసుపత్రుల బలోపేతానికి నిధులు కేటాయించకుండా ఎన్నికల సందర్భంగా మీరు చేసిన వాగ్దానాలన్నీ ఎలా అమలు చేస్తారని అన్నారు. సాగునీటి ప్రాజెక్టులకు కేటాయించిన నిధులు రూ. 28 వేల కోట్లు ఏమాత్రం సరిపోవని తెలిపారు. నీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించకుండా కృష్ణానది మీద నిర్మించబడుతున్న ప్రాజెక్టులు ఎలా పూర్తవుతాయో ప్రభుత్వమే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## సైబర్ మోసాలకు బలైపోతున్న విద్యావంతులు

- **బీటెక్ విద్యార్థిని లింక్ వచ్చిందని క్లిక్ చేస్తే లక్ష రూపాయలు గోవిందా!**
- **సైబర్ కేటుగాళ్ల చేతిలో మోసపోయిన యువతి**



**తరంగాలు/ హైదరాబాద్ :** ఇటీవల సైబర్ నేరాలు పెచ్చుమీరిపోతున్నాయి. రకరకాలలుగా సైబర్ మోసాలకు పాల్పడుతున్నారు. ఏ చిన్న అవకాశాన్ని వదలడం లేదు కేటుగాళ్లు. ఈ మోసాలకు విద్యావంతులు సైతం బలైపోతున్నారు. తాజాగా వర్క్ ఫ్రం హెూం పేరుతో ఓ యువతికి లింక్‌పంపి దాదాపు లక్ష రూపాయలు దోచేశారు. మోసపోయానని గ్రహించిన యువతి లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయించింది. ఖమ్మం జిల్లాల ఇల్లందు మండలంల నిజాం పేటకు చెందిన నవ్యశ్రీ బీటెక్ పూర్తి చేసింది. ఫిబ్రవరి 2న ఆమె ఇన్‌స్టాగ్రాంకు వర్క్ ఫ్రమ్ హెూం జాబ్ లింక్‌ను అపరిచిత వ్యక్తులు పంపారు. దాన్ని తెరిచి టాస్క్ ప్రారంభించాలని మొబైల్‌లో సూచించడంతో ఆమె లింక్ ఓపెన్ చేశారు. నగదు పంపితే అంతకంటే ఎక్కువ మొత్తం తిరిగి వస్తుందని మెసేజ్ పంపి యువతిని నమ్మబలికారు. ఏదైనా గుర్తుతెలియని నెంబర్ల నుండి కాల్స్, మెసేజ్ లు వచ్చినా, ఇంకా ఏదైనా లింక్ లు వచ్చిన వాటికి రెస్పాండ్ కావద్దని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఒకవేళ ఆన్లైన్ ద్వారా ఎవరైనా డబ్బులు పోగుట్టు కున్నట్లైతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ 1930 కు కాల్ చేసి వెంటనే కంప్లైంట్ రిజిస్టర్ చేయించుకో వాలని సూచించారు. ఇలాచేస్తే మోసపోయినవారికి న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.

## కలకలం రేపుతున్న డయేరియా

- **కలుషితమైన నీళ్లు తాగి మహిళ మృతి**
- **చికిత్స పొందుతున్న మరో 10 మంది**






**తరంగాలు/గుంటూరు:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు నగరంలో శారదా కాలనీలో కలుషితమైన మున్సిపల్ నీళ్లు తాగి పలువురు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వారిలో పద్మ అనే మహిళ మృతి చెందింది. మరో 10 మంది జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్నారు. జనసేన, తెదేపా నాయకులు ఘటనా ప్రాంతానికి వెళ్లి బాధితులను పరామర్శించారు. అనంతరం జీజీహెచ్ ఆస్పత్రి వద్దకు వెళ్లి మృతురాలు పద్మ కుటుంబానికి న్యాయం చేయాలని ఆందోళనకు దిగారు. ఆస్పత్రి నుంచి మృతదేహాన్ని తరలించవద్దంటూ నిరసన చేపట్టారు. తాగునీరు సరిగా ఇవ్వలేని కమిషనర్ ఎందుకని ప్రశ్నించారు. మరోవైపు కమిషనర్ చేకూరి కీర్తి కూడా ఘటనా ప్రాంతానికి వెళ్లి బాధితులను పరామర్శించారు. గత కొన్ని రోజులుగా మున్సిపాలిటీలో కలుషిత నీరు సరఫరా అవుతున్నా అధికారులు పట్టించుకోలేదని స్థానికులు ఆరోపించారు.

## ప్రజలకు నష్టం కలిగించిన వారిని జైలుకు పంపుతాం

- **గంజాయి అక్రమ రవాణాలో స్థానిక మంత్రికి ప్రమేయం ఉంది**
- **ఓట్లు అడగడానికి వచ్చే వైసీపీ నాయకులను చెంప పగలగొట్టండి**
- **జనసేన-టీడీపీ అధికారంలోకి వచ్చాక లా అండ్ ఆర్డర్ కఠినం చేస్తాం**
- **జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు**



**అనకాపల్లి :** ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు.. అధికార పార్టీ నేతలపై ఫైర్ అవుతున్నారు. తాజాగా అనకాపల్లిలో పర్యటించిన నాగబాబు.. స్థానిక మంత్రిపై సంచలన ఆరోపణలు చేశారు. గంజాయి అక్రమ రవాణాలో స్థానిక మంత్రికి ప్రమేయం ఉందని, ఆ మంత్రి పేరు పలికితే తన నోరే పాడైపోతుందని వ్యాఖ్యానించారు. ఓట్లు అడగడానికి వచ్చే వైసీపీ నాయకులను చెంప పగలగొట్టి.. కాలర్ పట్టుకుని తమ ప్రాంతానికి ఏం చేశారని ధైర్యంగా అడగాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఎక్కడ గంజాయి దొరికిన ఏజెన్సీ ప్రాంతాన్నే చూపిస్తున్నారని, ఇది చాలా బాధాకరం అన్నారు. ప్రజలకు నష్టం కలిగించిన వారిని, భూ కబ్జాలు చేసే వారిని జనసేన-టీడీపీ అధికారంలోకి వచ్చాక చెవులు మెలేసి మరి జైలుకు పంపుతామని అన్నారు నాగబాబు. యువతీ యువకుల కోసం ప్రతి నియోజకవర్గంలో 500 ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత జనసేన తీసుకుంటుందన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 35 వేల మంది మహిళలు మాయమయ్యారని, వారిలో ఇంకా 25 వేలు మంది ఎప్పటికీ దొరకలేదన్నారు. దీనిపై సీఎం జగన్ పోలీసులతో ఒక సమీక్ష అయినా నిర్వహించరా? అని ప్రశ్నించారు నాగబాబు. జనసేన-టీడీపీ అధికారంలోకి వచ్చాక లా అండ్ ఆర్డర్ కఠినం చేస్తామని, తప్పు చేసిన వారిని ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారాయన. పిల్లలు, యువత భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని జనసేన-టీడీపీ కూటమికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని నాగబాబు పిలుపునిచ్చారు. వైసీపీ కంటే మెరుగైన సంక్షేమ పథకాలతో పాటు, అందరికీ ఉచిత విద్య వైద్యం అందించడమే తమ లక్ష్యం అని చెప్పారు. జనసేన, టీడీపీ బలపరిచిన అభ్యర్థులకు ఓట్లు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల ఎంపిక టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ చూసుకుంటారని చెప్పారు.

## బడ్జెట్ నిరాశజనకంగా ఉంది

- మొదటి పేజీ తరువాయి

కానీ బడ్జెట్‌లో మాత్రం కేవలం రూ.53 వేల కోట్ల మాత్రమే కేటాయించారని కేటీఆర్ విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి బుడ్డర్‌ఖాన్‌లా మాట్లాడుతున్నాడని ఆయన ఎద్దేవా చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని రేవంత్ రెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రతి కరెంటు మీటర్‌కు 200 యూనిట్లకు ఉచిత విద్యుత్ ఇవ్వకపోతే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణ జల హక్కులను కృష్ణాబోర్డుకు అప్పగించడాన్ని నిరసిస్తూ 13న నల్లగొండలో పెద్ద ఎత్తున సభ నిర్వహిస్తున్నామని చెప్పారు.

## కలకలం సృష్టిస్తున్న విద్యార్థిల ఆత్మహత్యలు

- మొదటి పేజీ తరువాయి

చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్‌లోని మాదాపూర్ అయ్యప్ప సొసైటీలోని రామానుజన్ క్యాంపస్ నారాయణ కాలేజీలో శ్రీకాళహస్తికి చెందిన విజయ్ కుమార్ (17) అనే విద్యార్థి ఐఐటీ లాంగ్ కోచింగ్ తీసుకుంటున్నాడు. తాజాగా ఐఐటీ ఫలితాల్లో తనకు తక్కువ మార్కులు వచ్చాయని మనస్తాపం చెందిన విజయ్ తరగతి గదిలో ఫ్యాన్‌కు ఉరేసుకున్నాడు. ఈ ఘటనపై కాలేజీ యాజమన్యం పోలీసులకు సమాచారం అందించగా.. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు ఓ పోలీస్ అధికారి మీడియాకు తెలిపారు. కాగా నారాయణ కాలేజీల్లో విద్యార్థుల ఆత్మహత్యలు షరా మామూలే. ఇప్పటికే పలువురు విద్యార్థులు ఈ కాలేజీల్లో బలవన్మరణానికి పాల్పడ్డారు. యాజమాన్యం పెట్టిన మార్కుల ఒత్తిడి తట్టుకోలేక విద్యాకుసుమాలు నేలరాలుతున్నాయి. తాజాగా మరో విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడడటంతో కలకలం సృష్టించింది. విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకున్న అఖిల భారత విద్యార్థి సంఘం ( ఏబీవీపీ) నాయకులు సంబంధిత కాలేజీ ముందు బైఠాయించి ఆందోళనకు దిగారు. నారాయణ కాలేజీ యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాలేజీ గుర్తింపును రద్దు చేయాలంటూ డిమాండ్ చేశారు.

## ఎన్నికలలోపు పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)ని అమలు చేస్తాం

- మొదటి పేజీ తరువాయి

కూటమిలో చేరడంపై పాత్రికేయులు అడిగిన ప్రశ్నకు షా స్పందిస్తూ.. బీజేపీ కుటుంబ నియంత్రణను నమ్ముతోందని అన్నారు. కానీ రాజకీయాల్లో కాదన్నారు. పొత్తులపై చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రపై స్పందించిన అమిత్ షా.. 1947లో దేశ విభజనకు కాంగ్రెస్ పార్టీనే కారణమని, ఇలాంటి పాదయాత్రను కొనసాగించే హక్కు నెహ్రూ-గాంధీ వారసులకు లేదన్నారు. పార్లమెంట్‌లో శ్వేతపత్రం విడుదల చేయడంపై ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చిన అమిత్ షా.. 2014లో అధికారం కోల్పోయిన కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ కూటమి దేశం ముందు ఎలాంటి గందరగోళ పరిస్థితిని మిగిల్చిందో తెలుసుకునే హక్కు దేశానికి ఉందన్నారు. 2014లో ఆర్థిక వ్యవస్థ దారుణంగా ఉందన్నారు. ఎక్కడ చూసినా అవినీతి, మోసాలే ఉన్నాయన్నారు.

**- ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించాం..**

ఇప్పుడు భారతదేశం ఆర్థికంగా పురోగమిస్తోందని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అన్నారు. 10 సంవత్సరాల తర్వాత తమ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించిందన్నారు. భారీ స్థాయిలో విదేశీ పెట్టుబడులు తీసుకువచ్చిందన్నారు. ఎక్కడా అవినీతి జరుగలేదన్నారు. అందుకే ఇప్పుడు శ్వేతపత్రం విడుదల చేశామని చెప్పారు కేంద్రమంత్రి. ఇదే సమయంలో రామమందిరం గురించి కూడా అమిత్ షా ప్రస్తావించారు. రామ జన్మ భూమిలో గుడి కట్టాలన్నది 500 ఏళ్లుగా ప్రజల డిమాండ్ ఉందని, కానీ బుజ్జగింపు రాజకీయాలు, శాంతిభద్రతలను నెలకొల్పే ఉద్దేశంతో రామమందిర నిర్మాణానికి అవకాశం ఇవ్వలేదన్నారు. కానీ, ఇప్పుడు తమ ప్రభుత్వం రామ మందిరాన్ని పూర్తి చేసిందని చెప్పారు అమిత్ షా.

**- లోక్‌సభ ఎన్నికలకు ముందే సీఏఏ..**

పౌరసత్వ (సవరణ) చట్టం 2019లో రూపొందించడం జరిగింది. ఈ చట్టాన్ని లోక్‌సభ ఎన్నికలకు ముందు భారతదేశం అంతటా అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని అమిత్ షా తెలిపారు. ఈ చట్టానికి సంబంధించి నియమాలు జారీ చేస్తామన్నారు. ఈ చట్టంపై ముస్లిం సమాజానికి తప్పుడు సమాచారం ఇస్తున్నారని, రెచ్చగొడుతున్నారని అన్నారు.

# కూటిలో రాయి తీయని వాడు ఏట్లో రాయితీస్తాడా?

- విమర్శలు మానుకొని ప్రతిపక్ష పార్టీగా నిర్మాణాత్మక పాత్ర పోషిస్తే మంచిది
- తొందరపాటును ప్రజలు గమనిస్తున్నారు
- ఇదే ధోరణి కొనసాగితే పార్లమెంటు ఎన్నికల్లో బారాసా ఉనికి ప్రశ్నార్థకమే
- ప్రజా పాలనకు మద్దతిచ్చి విద్రోహులను ప్రశ్నించడం ప్రజల ప్రస్తుత కర్తవ్యం
- సామాజిక రాజకీయ విశ్లేషకులు : వడ్డేపల్లి మల్లేశం






**డెస్క్:** ప్రజా రంజకముగా పరిపాలన సాగించవలసినది పోయి ప్రజా వ్యతిరేక విధానాలకు అలవాటు పడిన ఏ ప్రభుత్వమైనా కాలగర్భంలో కలిసి పోవాల్సిందే. దీనికి ప్రాంతాలు దేశాలు మినహాయింపు కాదు వ్యక్తి ఒక ప్రాంతానికి చెందిన వాడు కావచ్చు కానీ పాలకునిగా అతడు అవలంబించే విధానం అన్ని ప్రాంతాలలోనూ అవలంబించడం పాలకులకు ఉన్నటువంటి లక్షణం. ఆ లక్షణాన్ని ప్రజలు ఎక్కడికి అక్కడ తిప్పి కొట్టి ఆకాంక్షలను అమలు చేయించుకోవడం కోసం పోరాటానికై సిద్ధం కావాలి ఇది ప్రాంతాలకు అతీతంగా జరగాల్సిన జరుగుతున్న ప్రజల కర్తవ్యం.

ప్రజల ఆకాంక్షలు దీర్ఘకాలిక పోరాటం తర్వాత 2014 జూన్ రెండవ తేదీన ఏర్పడిన తెలంగాణ రాష్ట్రానికి టిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ నాయకత్వంలో గత రెండు టర్ముల్గా పాలన కొనసాగించిన విషయం తెలిసిందే. కానీ పదే పదే గత ప్రభుత్వాలంటూ విమర్శించి తమ కర్తవ్యాన్ని విస్మరించి తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేసిన కేసీఆర్ 9న్నర ఏళ్ల పరిపాలన అంతా మొత్తం పెట్టుబడిదారులు, భూస్వాముల పక్షాన నిర్వహించి సామాన్య ప్రజలకు ద్రోహం చేసిన సంగతి తెలిసిందే. ప్రకృతి గుట్టల విధ్వంసాన్ని ప్రోత్సహించి, పని సంస్కృతిని ఎదగకుండా చేసి, ఉచితాల పేరుతో హామీలను ప్రలోభాలతో ప్రజలను బానిసలుగా చేసిన విషయం తెలిసిందే. మద్యం దుకాణాల సంఖ్యను పెంచి విపరీతమైన ఆదాయాన్ని సమకూర్చుకొని యువతను నిర్వీర్యం చేసి క్లబ్బులు పబ్బులు ఈవెంట్ల సంస్కృతిని పెంచి పోషించి.... ఇదే తెలంగాణ ఆకాంక్షల అమలు అని చెప్పిన తీరు సిగ్గుచేటు కాదా! కల్తీ ఆహార పదార్థాలు, మత్తు పదార్థాలు, ధూమపానం వంటి సంస్కృతిని పెంచి పోషించి ప్రజలకు ద్రోహం తలపెట్టినందుకు స్పందించిన ప్రజానీకం గత ఎన్నికల్లో మేధావులు బుద్ధి జీవుల సహకారంతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేసి కొత్త ప్రభుత్వాన్ని తెచ్చుకున్న విషయం తెలిసిందే.

ఎంతటి వాళ్ళైనా ప్రజా తీర్పును గౌరవించాలి కానీ అందుకు భిన్నంగా టిఆర్ఎస్ పార్టీ , మాజీ ముఖ్యమంత్రి, కేటీఆర్, హరీష్ రావు, ఇతర మాజీ మంత్రులు కొత్త ప్రభుత్వం అధికారానికి వచ్చిందో లేదో ఆనాడు మొదలుపెట్టి ప్రతిరోజు విమర్శల వర్షం కురిపిస్తునేవున్నారు. కూటిలో రాయి తీయని వాడు ఎట్లో రాయితీస్తాడా అనే సామెత మనకు ఉండనే ఉన్నది. నిర్ఘీతమైనటువంటి ఆకాంక్షలను అమలు చేయకుండా ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ఉద్యోగాల భర్తీ చేయకుండా 30 లక్షల పైచిలుకు యువతకు ద్రోహం తలపెట్టి పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహించిన ప్రతి పరీక్ష పేపర్ లీకేజీతో అపహాస్యం పాలైన విషయం మనందరికీ తెలిసిందే. ఇలాంటి పరిస్థితిలో ప్రపంచం నివ్వెరపోయే స్థాయిలో పరిపాలన చేస్తానని ఉద్యమకాలంలో ఇచ్చిన హామీ నెరవేరలేదంటే, బంగారు తెలంగాణ పేరుతో ప్రజల బ్రతుకులను ద్రోహం చేసినాడంటే వీరిది ఏ పాటి చిత్తశుద్ధి మనం అర్థం చేసుకోవచ్చు. ఇది కేవలం కేసీఆర్ పాలనకు మాత్రమే కాదు ఆంధ్రప్రదేశ్, దేశంలోని ఇతర రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వానికి, ప్రజా ద్రోహానికి తలపెట్టిన ఏ ప్రభుత్వానికైనా వర్తింప చేసుకోవాల్సిందే. ఇది పాలకుల యొక్క లక్షణం ఆ లక్షణాన్ని తిప్పి కొట్టాల్సిన బాధ్యత ప్రజా ఉద్యమాలకు ఉన్నది.

- తొందరపాటు పనికిరాదు- అది పరాభవానికే సూచన

టిఆర్ఎస్ అధికారానికి వచ్చిన తర్వాత 4 సంవత్సరాలు ఓపిక పట్టిన తర్వాత మాత్రమే ఇతర రాజకీయ పార్టీలు మేధావులు ప్రజాసంఘాలు ప్రభుత్వాన్ని విమర్శించిన విషయాన్ని ఒక్కసారి మననం చేసుకుంటే మంచిది. ఆనాటి రాజకీయ పార్టీలు కూడా అసెంబ్లీలో నిర్మాణాత్మక పాత్ర పోషించి సూచనలు చేసినారే తప్ప ఇంత గడసరి తనం ప్రదర్శించలేదు. తొందరపాటు, ఆవేశం, బెదిరింపు, అహంకారం ఆనాడు ప్రతిపక్షాలలో మనం చూడలేదు. అంటే అధికారాన్ని కోల్పోయినందుకా ఈ ఆవేశం బెదిరింపు? ఈ దుష్ట ఆలోచనను ప్రజలు ప్రజాస్వామిక వాదులు గమనించాలి. అధికారం మా సొంతమని, అధికారంలో లేకుండా బ్రతకలేమని, అధికారంలో ఉన్న పార్టీని కూలదోస్తామని చేస్తున్న బీఆర్ఎస్ ప్రకటనలకు ప్రజలు స్పందించాలి. మేధావులు ఆలోచించాలి ,బుద్ధి జీవులు తగిన నిర్ణయం తీసుకోవాలి, టిఆర్ఎస్ పార్టీని ప్రజాక్షేత్రంలో నిలబెట్టి దోషిగా తేల్చాలి. అంతేకాదు న్యాయవ్యవస్థ కూడా ఈ అతి ఉత్సాహాన్ని అరికట్టడానికి పాలన ప్రజల పక్షాన ప్రశాంతంగా కొనసాగడానికి జోక్యం చేసుకోవాల్సిన సమయం కూడా ఆసన్నమైనదని ప్రజలు భావిస్తున్న తరుణమిది.

**- టిఆర్ఎస్ క్రియాశీలక పాత్ర పోషించాలి**

ఆవేశం ,ఆక్రోషం, ఆధిపత్యం, అహంకారం ఏ రాజకీయ పార్టీకి పనికిరాదు. ఇంతకాలం ఈ రాష్ట్రాన్ని పాలించిన టిఆర్ఎస్ పార్టీకి ఈ లక్షణాలు ఉండడమంటే తన గోతిని తానే తవ్వుకోవడమే. ఇప్పటికే ఓటమితో అబాసపాలై, వైఫల్యాలను అంగీకరించక, అవినీతి ఇతర కుంభకోణాలలో చిక్కుకున్న టిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన నాయకులకు తగిన సమయంలో తగిన శిక్షలు వేయడానికి కొత్త ప్రభుత్వం సిద్ధ మైన వేల అందుకు సంబంధించి కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు ప్రతి నిర్మాణం, అవినీతి అధికారులు, ఇతర మాజీ ప్రజాప్రతినిధుల మీద సమగ్రమైన విచారణకు ఆదేశించడం జరిగింది. ఆ న్యాయ విచారణ నిరంతరం కొనసాగాలి ఎందుకంటే గత ప్రభుత్వం యొక్క హయాంలో జరిగిన పాలన ఒక పెద్ద పాపాల పుట్ట .అధికారులు ప్రజాప్రతినిధుల భూకబ్జాలు కుంభకోణాలు తవ్వి నాకొద్ది బయటపడుతూనే ఉన్నాయి. అన్నింటికీ గత ప్రభుత్వం బాధ్యత వహించాలి తగిన చర్యలు ఈ ప్రభుత్వం తీసుకోవాలి. గతంలో సచివాలయానికి రాని ముఖ్యమంత్రి ఉన్న భవనాన్ని కూల్చివేసి అదే మాదిరిగా అనేక ప్రభుత్వ కార్యాలయాలను నిర్మాణం పేరుతో కమిషన్ల కోసం తీసుకున్న నిర్ణయాలు కాళేశ్వరం ప్రాజెక్టు మాదిరిగానే తవ్వినా కొద్ది అవినీతి బయటపడే ఆస్కారం ఉన్నది. ఈ లోపాలను కప్పిపుచ్చుకోవడానికి కృష్ణా రివర్ బోర్డు మేనేజ్మెంట్ కు ప్రాజెక్టులను అప్పజెప్పినట్టుగా లేనిపోని ఆరోపణలు కల్పిస్తూ పొరపాటు జరిగిన కాళేశ్వరం ప్రాజెక్టు గురించి మాత్రం పార్టీ గాని సీఎం మాజీ ముఖ్యమంత్రి ఇతర మంత్రులు అంగీకరించకపోవడం కనీసం మాట్లాడకపోవడం పైన ప్రజలు గమనిస్తున్నారు .శిక్ష అనుభవించక తప్పదు అని ప్రజలు శాపనార్థాలు కూడా పెడుతున్నారు ఇది గమనించాలి. ఇప్పటికైనా ప్రతిపక్ష పాత్రలో సమగ్రమైన సూచనలతో పాటు సమయాన్ని ఇచ్చి తమ లోపాలను కూడా అంగీకరించి కొత్త ప్రభుత్వం ఆర్థిక వనరులను సమీకరించుకునే సమయం ఇవ్వడం ద్వారా ఇచ్చిన హామీలను అమలు చేయడానికి సహకరించడం ప్రతిపక్ష పార్టీ యొక్క కనీస సంస్కారం.

ప్రజల దృష్టిని ఆకట్టుకోవడానికి లేనిపోని ర్యాలీలు ప్రకటనలు ధర్నాలకు పాల్పడితే క్షేత్రస్థాయిలో మీ గత కుట్రపూరిత పాలనను ప్రజలు ఎక్కడికక్కడ ఎండగడతారని గుర్తించడం చాలా అవసరం .అవమానం పాలై, మరింత ఓటమి దిశగా, పార్టీ దిక్కు తోచని స్థితికి చేరుకోక ముందే ప్రజలలో కనీసమైన విశ్వాసాన్ని కాపాడుకోవాలంటే ఒక రాజకీయ పార్టీగా గత ప్రభుత్వ ప్రతినిధిగా చరిత్రలో కొనసాగాలంటే కొత్త ప్రభుత్వానికి గౌరవంగా సహకరించడం మద్దతీయడం నేర్చుకోవాలి. ఇదే ధోరణి కొనసాగితే న్యాయ విచారణ వేగవంతమై అవినీతిపరుల గుట్టు తొందరలోనే బట్టబయలై కారాగా రంలో ఊచలు లెక్కపెట్టే పరిస్థితి ఎంతో దూరంలో లేదని గుర్తిస్తే మంచిది. ఎందుకంటే అక్రమంగా సంపాదించిన ప్రతి పైసా ప్రజలది గనుక ప్రజలు కచ్చితంగా నిలదీస్తారు ఆ చర్య తీసుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెనకాడితే ప్రభుత్వాన్ని కూడా ప్రశ్నించడానికి సిద్ధంగా ఉన్నారు అని బీఆర్ఎస్ గమనించాలి. కనీసం ఆరు మాసాల పాటు బెదిరింపులు హామీల అమలు పైన తొందరపాటును విరమించుకొని సంస్కారంగా వ్యవహరిస్తే మంచిది.

## రాష్ట్రపతి పాలన విధించండి..

**- ఉద్ధవ్ ఠాక్రే డిమాండ్**



**ముంబై:** మహారాష్ట్రలో రాష్ట్రపతి పాలన విధించాలని శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే డిమాండ్ చేశారు. ఆయన వర్గం శివసేన నేత హత్య నేపథ్యంలో రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని ప్రభుత్వాన్ని రద్దు చేసి రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేశారు. రెండు రోజుల కిందట ముంబైలోని దహిసర్‌లో స్థానిక వ్యాపారవేత్త మారిస్ నోరోన్హా ఫేస్‌బుక్ లైవ్‌లో శివసేన నేత అభిషేక్ ఘోసల్కర్‌పై కాల్పులు జరిపి హత్య చేశాడు. ఆ తర్వాత కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీనికి ముందు ఫిబ్రవరి 2న ఏక్‌నాథ్ షిండే వర్గానికి చెందిన శివసేన నేతపై బీజేపీ ఎమ్మెల్యే గణపత్ గైక్వాడ్ కాల్పులు జరిపాడు. ఏకంగా పోలీస్ స్టేషన్‌లో ఈ సంఘటన జరుగడం కలకలం రేపింది. కాగా, ఈ సంఘటనలపై ఉద్ధవ్ ఠాక్రే స్పందించారు. శనివారం మీడియాతో ఆయన మాట్లాడారు. తమ పార్టీ నేత అభిషేక్‌ను కాల్చి చంపడంపై పలు అనుమానాలు వ్యక్తం చేశారు. షిండే ప్రభుత్వం గూండాలను కాపాడుతున్నదని ఆరోపించారు. మహారాష్ట్ర ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని కోరారు.

## తెలంగాణలో డిప్యూటీ కలెక్టర్లు, తహసీల్దార్ల బదిలీ

**హైదరాబాద్ :** తెలంగాణలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 32 మంది డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేస్తూ రెవెన్యూ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. పలువురు అధికారులకు ప్రమోషన్లు ఇచ్చి బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. మరికొందరు డిప్యూటీ కలెక్టర్లు వెయిటింగ్‌లో ఉండగా పోస్టింగ్ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 132 మంది తహసీల్దార్లను ప్రభుత్వం బదిలీ చేసింది. మల్టీజోన్-1, మల్టీజోన్-2లో తహసీల్దార్లను బదిలీ ఉత్తర్వులు జారీ అయ్యాయి. మల్టీజోన్-1లో 84 మంది, మల్టీజోన్-2లో 48 మంది తహసీల్దార్లను బదిలీ చేస్తూ నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు.

## పార్టీ శ్రేణులంతా అప్రమత్తంగా ఉండాలి

**- పొత్తులపై జనసేన కార్యకర్తలకు**

**పవన్‌కల్యాణ్ కీలక సూచనలు**



**అమరావతి :** ఏపీలో త్వరలో జరుగబోయే ఎన్నికల్లో పొత్తులపై త్వరలోనే స్పష్టత వస్తుందని, అప్పటి వరకు జనసేన కార్యకర్తలు పార్టీ విధానాలకు భిన్నంగా మాట్లాడవద్దని పవన్‌కల్యాణ్ సూచించారు. జనహితం, రాష్ట్ర సమగ్రాభివృద్ధి జనసేన ప్రథమ ప్రాధాన్యమని ఆయన మరోసారి గుర్తుచేశారు. త్వరలో పొత్తులపై స్పష్టం వస్తుందని ఆయన వెల్లడించారు. ప్రజలు స్థిరత్వాన్ని కాంక్షిస్తున్నారని, ఈ సమయంలో పార్టీ శ్రేణులంతా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. విస్తృతమైన రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే పొత్తు ను చేసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు.

## మహబూబ్‌నగర్‌లో దారుణ ఘటన

**- బిక్షాటన డబ్బులపై కన్నేసిన ఆటో డ్రైవర్**

**- బిక్షాటన డబ్బులు టవల్‌లో మూట కట్టుకోవడమే ఆ వృద్ధుడి పాలిట శాపమైంది**

**- వృద్ధుడిని దారిమళ్లించి హతమార్చిన డ్రైవర్**



**మహబూబ్‌నగర్ :** బిక్షాటన చేయగా వచ్చిన డబ్బులు టవల్‌లో మూట కట్టుకోవడమే ఆ వృద్ధుడి పాలిట మృత్యువుగా మారింది. రోజులాగే బిక్షాటన చేసి ఇంటికి వెళ్తున్న ఆతని డబ్బులపై కన్నేశాడు ఆటో డ్రైవర్. పక్కా పథకం ప్రకారం ఆటోను దారిమళ్లించి వృద్ధుడిని హతమార్చాడు. తప్పించుకుని పోయే క్రమంలో స్థానికులకు పట్టుబడి పోలీసులకు లొంగిపోయాడు. ఈ దారుణ ఘటన మహబూబ్ నగర్ జిల్లాలో చోటుచేసుకుంది. మహబూబ్ నగర్ జిల్లా రూరల్ మండలం కోడూరు గ్రామానికి చెందిన వెంకటయ్య (69) బిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. నిత్యం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి వెళ్లి బిక్షాటన చేసి సాయంత్రం గ్రామానికి చేరుకుంటాడు. గత కొన్నేళ్లుగా ఇదే అతని దినచర్య. అయితే ఈ క్రమంలోనే ఫిబ్రవరి 9వ తేదీ సాయంత్రం గ్రామానికి తిరిగి వచ్చేందుకు అదే గ్రామానికి చెందిన రాఘవేందర్ ఆటో ఎక్కాడు వెంకటయ్య. వృద్ధుడి దగ్గర ఉన్న టవల్ లో డబ్బులు గుర్తించి, వాటిని కాజేయాలని ఆటో డ్రైవర్ రాఘవేందర్ పథకం వేశాడు. మార్గ మధ్యలో ఆటోను దారి మళ్లించి నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లాడు.

కొద్ది దూరంలో ఆటో ఆపిన రాఘవేందర్, వెంకటయ్య దగ్గర ఉన్న డబ్బుల మూటను లాక్కునేందుకు ప్రయత్నం చేశాడు. దీంతో ఇద్దరి మధ్య తోపులాట జరిగింది. ఇదే క్రమంలో రాఘవేందర్ తన దగ్గర ఉన్న కత్తితో వెంకటయ్యపై దాడి చేశాడు. అయినప్పటికి వెంకటయ్య ప్రతిఘటించడంతో జరిగిన తోపులాటలో ఇద్దరు ఆ పక్కనే ఉన్న బావిలో పడిపోయారు. అనంతరం బావిలోనే వెంకటయ్యను హత్య చేశాడు ఆటో డ్రైవర్ రాఘవేందర్. బావిలో నుంచి పైకి వస్తున్న క్రమంలో రాఘవేందర్ ను గుర్తించిన స్థానికులు ఆతన్ని పట్టుకోని చితకబాదారు. అనంతరం పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు.. వెంకటయ్య మృతదేహాన్ని బావిలో నుండి తీసి పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**తరంగాలు/ తొర్రూరు మండలం:** అమ్మా పురం ప్రాథమిక పాఠశాలలో ఈరోజు స్వయం పరిపాలన దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళి కృష్ణ మాట్లాడుతూ ఐదవ తరగతి విద్యార్థులు ఈరోజు సుమారు 43 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి వారి ప్రతిభను చాటుకున్నారు.అందరూ కూడా చాలా చక్కగా విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించడం జరిగింది. అంతేకాకుండా ఇలాంటి కార్యక్రమాల వలన విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, ఉన్నతమైనటువంటి లక్షణాలు జీవితంలో స్థిరపడడానికి కావలసిన అవగాహన ఏర్పడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వయం పరిపాలన ప్రధానోపాధ్యాయులుగా కిన్నెర తులసి మండల విద్యాధికారిగా పస్తం వినోదులు వ్యవహరించారు. ఇందులో పాఠశాల ఉపాధ్యాయులు బి.హరికృష్ణ చారి, బి.వెంకన్న, ఎం. శ్రీనివాసచార్యులు, రత్నశేఖర్, శ్రీనివాస్ ,రమేష్ ,వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, ధనలక్ష్మి ,హేమలత ,యాకూబి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు వెడల్పు పనులను పరిశీలిస్తున్నా మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్



**తరంగాలు /మిర్యాలగూడ ప్రతినిధి :** సాగర్ రోడ్ లో జరుగుతున్న ఎన్ హెచ్ వారు నిర్మిస్తున్న డ్రైనేజీ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ రోడ్ ఎన్ని అడుగులు వెడల్పు చేస్తున్నారు అనే విషయం మిర్యాలగూడ పట్టణ ప్రజలకు తెలియచేయవలసిందిగా కోరారు. మిర్యాలగూడ పట్టణ ప్రజలందరికీ రోడ్ విస్తరణ వివరాలు తెలియపరచగలరని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ పూర్ణచందర్ కౌన్సిలర్స్ ఉదయ్ భాస్కర్ ,గోవింద్ రెడ్డి,యండి ఖాదర్, అమృతం సత్యం,డిఈ సాయిలక్ష్మి , ఎఈ ఆసిమ్ బాబా పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ కాశిబుగ్గ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:** వరంగల్ తూర్పు కాశిబుగ్గ ప్రాంతంలోని యంహెచ్ నగర్-2 భూపోరాటం అధ్వర్యంలో శనివారం కాశీబుగ్గ సిద్ధయ్య హొటల్ ఎదురుగా ఉన్న చిల్డ్రన్ పార్క్ లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరుగుతుంది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ కాశీబుగ్గ ఏరియా కార్యదర్శి మహమ్మద్ బషీర్ అహ్మద్ విచ్చేశారు ఈ సమావేశంలో పలు విషయాలను గూర్చి వివరించి చెప్పారు బషీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో పలు ప్రాంతాలలో పేద తల దాచుకోవడానికి సరైన గూడు లేక కిరాయి మరియు చెట్ల కింద బ్రిడ్జిల క్రింది నివసిస్తున్న అనేక మంది పేదప్రజలు ఉన్నారు, కష్టజీవుల పేద ప్రజల సమస్యలపై నిరంతరం అనేక ఉద్యమాలు నిర్వహిస్తున్న ప్రజా పోరాటాల పార్టీ సిపిఎం పార్టీ పేదలకు సరైన గృహం నిర్మించి ఇవ్వాలని వరంగల్ జిల్లా లో ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు ఇవ్వాలని కోరారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి ప్రజల సమస్యలపై కార్మికుల కష్టజీవుల రైతన్నల సమస్యలపై నిరంతరం పనిచేస్తున్న ప్రజల మన్నలను పొందుతున్న సిపిఎం పార్టీ ప్రజా ఉద్యమాలను బలపరచవలసిన అవసరం ప్రజలకు ఉందని అందులో భాగంగా కాశిబుగ్గ ఏరియా యంహెచ్ నగర్-2 ప్రాంతంలోని అనేక ఉద్యమాలు భూపోరాట సమస్యలపై కార్యక్రమాలు నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ , కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల భాగస్వామ్యంతో ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు, మోడీ మతతత్వం పేరుతో ప్రజల్లో విద్వేషాలను రెచ్చగొడుతుందన్నారు కార్పొరేటర్ శక్తులకు దేశ సంపదను కట్టబెట్టి ప్రజా క్షేత్రాన్ని విస్మరిస్తున్నారు ప్రజా చైతన్యంతో బిజెపి మనువాదాన్ని మట్టుపెట్టాలన్నారు ఈ కార్యక్రమంలో మాదాసి వీరభద్రం, పెండెల శ్రీనివాస్ తరాల శంకర్ యండి నజీర్ స్రవంతి, సమ్ము, మమత, ఆమని,సరస్వతి,రమేష్ నరసింహ,విజయ్,కుమార్, శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ పై వెళ్తున్న - వచ్చిన ఎస్ఐకి ఘనంగా సన్మానం




**తరంగాలు /కామారెడ్డి :** వృత్తి పట్ల బాధ్యత అంకిత భావం ఉన్నతాధికారుల పట్ల విధేయత కలిగి ఉన్న ఉద్యోగులు ఏ ప్రదేశంలో విధులు నిర్వహించిన సంతృప్తికరమైన జీవితం గడుపుతారని బదిలీ పై వెళ్తున్న ఎస్ఐ సుధాకర్ అన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, శనివారం రామారెడ్డి టౌన్ ఎస్ఐగా బాధ్యతలు నిర్వర్తించి బదిలీ అయిన సందర్భంగా బదిలీ పై వచ్చిన ఎస్ఐ విజయ్ కుమార్ కు స్వాగతం పలుకుతూ, బదిలీ పై వెళ్తున్న ఎస్ఐ సుధాకర్ కు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీ సర్వసాధారణమని తాము ఎక్కడ విధులు నిర్వహించిన అంకిత భావంతో వృత్తి ధర్మాన్ని నిర్వర్తించి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. కాలానుగుణంగా ఎన్నో మార్పులు సమాజంలో వస్తున్నాయని సమయాన్ని సందర్భాన్ని బట్టి విధులు నిర్వర్తించాలని విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. తన విధి నిర్వహణలో తనకు సహకరించిన సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం బదిలీ పై వచ్చిన ఎస్ఐ విజయ్ కుమార్ ను ఘనంగా సత్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, అసంఘీక కార్యాకలాలపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. ఈ సమావేశంలో ఏఎస్ఐ శుభాషిణీ , హెడ్ కానిస్టేబుల్ కృష్ణ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 283వ రోజు అన్నదాన కార్యక్రమం



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:** యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో చింతల్ , వరంగల్ జిల్లాకు చెందిన పులిపాటి రాజు - నిర్మల దంపతుల కుమారుడు పులిపాటి కిరణ్ - సౌజన్య దంపతులు పెళ్లిరోజు సందర్భంగా పులిపాటి కిరణ్ - సౌజన్య దంపతులు సహకారంతో లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాల ఆటోనగర్ , వరంగల్ లో ఉన్న చిన్నారులకు 283వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పులిపాటి కిరణ్ - సౌజన్య , కళ్యాణి , మణిశంకర్ , యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , సృజన , జ్యోతి , భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ) , ఊరటి రవికుమార్ , యాద రవి కుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్ , తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ , మోడెం రాజశేఖర్ గౌడ్ , నాగవెళ్ళి కార్తిక్ పాల్గొనడం జరిగింది.

# కామారెడ్డి జిల్లాలో అవమానవీయం..

**దళిత మహిళను వివస్త్రను చేసి స్తంభానికి కట్టేసి దాడి!!**

- **దళిత మహిళతో సహజీవనం చేసి ఆపై రెండో పెళ్లి చేసుకుని కాపురం**
- **మొదటి భార్య పంచాయితీ పెట్టి హెచ్చరించినప్పటికీ పద్ధతి మార్చుకోని భర్త**
- **మొదటి బార్య బంధువులతో కలిసి వారింటికి వెళ్లి ఇద్దరినీ నగ్నంగా మార్చి దాడి**
- **సోషల్ మీడియాలో వైరల్ అయిన ఫొటోలు, వీడియో**
- **సీరియస్‌గా స్పందించిన కామారెడ్డి ఎస్పీ విచారణకు ఆదేశం**
- **నలుగురిపై అట్రాసిటీ కేసు నమోదు**

**తరంగాలు/కామారెడ్డి జిల్లా:**
సాధారణంగా ఇలాంటి ఘటనలు ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, బీహార్ వంటి రాష్ట్రాల్లో జరుగుతున్న ట్లుగా వార్తలు చదువుతూ ఉంటాం. కానీ, అంతకు ఏమాత్రం తీసిపోని ఘటన కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలో జరిగింది. దళిత మహిళతో సహజీవనం చేసి రెండో వివాహం చేసుకున్న వ్యక్తిని పట్టుకుని నగ్నంగా మార్చారు.. అక్కడితో ఆగకుండా ఈ మొత్తం ఘటనను వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టారు. అది కాస్తా వైరల్ అయింది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన ప్రకంపనలు సృష్టిస్తోంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. అక్కాపూర్ గ్రామానికి చెందిన నందాని నరేశ్ ముదిరాజ్



వ్యవసాయ కూలీ. మూడేళ్ల క్రితం గ్రామానికే చెందిన సంధ్యను వివాహం చేసుకున్నాడు. వీరికి ఏడాది వయసున్న కుమార్తె ఉంది. నరేశ్‌కు సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని ఓ గ్రామానికి చెందిన దళిత యువతితో పరిచయం ఏర్పడింది. అప్పడినుంచి మొదటి బార్య భర్త నుంచి ఆమె దూరంగా ఉంటోంది. ఈ క్రమంలో నరేశ్‌కు ఆమెతో వివాహేతర సంబంధం ఏర్పడింది. ఈ విషయం నరేశ్ భార్య సంధ్యకు తెలియడంతో ఆమె పంచాయితీ పెద్దల దృష్టికి తీసుకెళ్లింది. వారు హెచ్చరించినప్పటికీ పద్ధతి మార్చుకోలేని నరేశ్ ఇటీవల ఆమెను రెండోవివాహం చేసుకున్నాడు. ఆ తర్వాత ఇసన్నపల్లిలో ఆమెతో కాపురం పెట్టాడు. విషయం తెలిసిన సంధ్య, ఆమె కుటుంబ సభ్యులు ఈ నెల 4న గ్రామంలోని ఆమె ఇంటికి వెళ్లి ఇద్దరినీ పట్టుకుని నగ్నంగా బూతులు మాటలు తిట్టడం చేసింది. ఆ తర్వాత ఇద్దరినీ అక్కాపూర్ తీసుకొచ్చి విద్యుత్ స్తంభానికి కట్టేసి చావబాదుతూ హింసించారు. ఈ మొత్తం ఘటనను వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టడంతో వైరల్ అయింది. సమాచారం అందు కున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఇద్దరినీ విడిపించినప్పటికీ కేసు నమోదు చేసేందు కు నిరాకరించారు. ఘటన జరిగిన రామారెడ్డి మండలంలోనే ఫిర్యాదు చేయాలని సూచించినట్టు తెలిసింది. బాధిత మహిళ ఫిర్యాదుతో రామారె డ్డిలో నలుగురిపై కేసు నమోదైందని పోలీసులు వెల్లడించారు.

ఈ ఘటనను కామారెడ్డి జిల్లా ఎస్పీ సింధూశర్మ తీవ్రంగా పరిగణించారు. విచారణ చేపట్టాలని ఆదేశించారు. దాడికి పాల్పడిన నరేశ్ మొదటి భార్య సంధ్య, మరో ముగ్గురిపై అట్రాసిటీ కేసు నమోదు చేశారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ మాచారెడ్డిలో దళిత సంఘాల ఆందోళనలు చేపట్టారు.

కామారెడ్డి జిల్లా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో దళిత అమ్మాయికి జరిగిన సంఘటన దారుణం.... న్యాయం చేయాలని కామారెడ్డి జిల్లాకు ఎస్సీ ఎస్టీ కమిషనర్ అండ్ చైర్మన్ మీడియా సమావేశంలో వేడుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇట్టి విషయంలో కామారెడ్డికి రావడం జరిగిందని అన్నారు. వెంకట య్య కామారెడ్డి జిల్లా డి.ఎస్.పి ప్రకాశ్ సార్ సీఐ రమణ సార్ లను కలిసి ఈ దారుణాన్ని దృష్టిలో పెట్టుకొని ఆమెకు న్యాయం చేయాలని చెప్పారు. పరారీలో ఉన్న వారిని పోలీసులు పట్టుకుని శిక్షించాలన్నారు. లేని ఎడల అన్ని సంఘాలు ఏకమై పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని అన్నారు. ఈ కార్యాలమంలో అంబేద్కర్ జిల్లా అధ్యక్షులు ఆకుల బాబు , మాదిగ రాజకీయ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆరు బాగయ్య, మాదిగ నాయకులు బీఎస్పీ పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర శివరాజ్ ,రాష్ట్ర బీఎస్పీ పార్టీ ఈసీ మెంబర్ బట్టన్ కి బాలరాజు ,బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు హరిలాల్ నాయక్ , అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి మల్లయ్య, ఉపాధ్యాయ జిల్లా అధ్యక్షులు యాదయ్య , ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బట్టి వెంకటరాములు, ఎమ్మార్పీఎస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి మాదిగ, రాజకీయ పోరాట సమితి యూత్ అధ్యక్షులు కోటి అశోక్, కొత్తూరు గంగయ్య, అరుణ ,లతా ,లలిత ,రామారెడ్డి మండల దళిత నాయకులు బిట్ట్యాల రాజనర్సు , జిల్లా అధ్యక్షు లు విట్టల్ ,ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థుల సంఘాలు ,అంబేద్కర్ సంఘాలు ,ఎమ్మార్పీఎస్ సంఘాలు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు

## వైభవంగా ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన..

- **ప్రత్యేక పూజలు నిర్వహించిన పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి...**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి:** తుంగపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయంలో వేద మంత్రాల నడుమ ధ్వజస్తంభం ప్రతిష్టాపన కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు శ్రీ రాముల వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారి ఆశీర్వచనాలు వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూది రెడ్డి శేఖర్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ ,ఉపసర్పంచ్ మచ్చ వెంకన్న, షాగం కరుణాకర్ రెడ్డి, ఎంపీటీసీ లావుడి అరుణ బలరాం నాయక్, రామాలయం నిర్మాణ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయుడిని కలిసిన జిఎంపిఎస్ చిన్న రాజు యాదవ్



**తరంగాలు/ఐనవోలు:** ఐనవోలు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆవుల వెంకటేశ్వర్లుని శనివారం గొర్రెలు మేకల పెంపకదారుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి నలబెట్ట చిన్న రాజు యాదవ్ కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల పాఠశాల విద్యార్థులు గుర్తుతెలి యని వ్యక్తులచే కిడ్నాప్ గురవుతున్నట్లు వస్తు న్న వార్తలపై ప్రధానోపాధ్యాయుడి తో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకు న్నారు. ప్రదనోపాద్యయులు వెంటనే స్పందిస్తూ పాఠశాల ఆవరణలో అపరి చితుడు రాకుండా,విద్యార్థులను స్కూల్ టైంలో బయటకు పోకుండా తగిన చర్య లు తీసుకుంటామని, విద్యార్థుల తల్లిదం డ్రులకు కూడా తగిన అవేర్నెస్ ప్రోగ్రా మ్స్ నిర్వహింస్తామని తెలియజేశారు.

## ప్రజా పాలన 6 గ్యారంటీలలో 500 రూపాయల గ్యాస్ ఎంక్వయిరీ



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరోఖమ్మం :** తెలంగాణ కాంగ్రెస్ గవర్నమెంట్ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాల్లో భాగంగా 500 రూపాయల గ్యాస్ కనెక్షన్ సర్వే గత రెండు రోజుల నుండి ఖమ్మం టేకులపల్లి కెసిఆర్ టవర్స్ లో మొదలుపెట్టారు. ఈ సర్వేలో భాగంగా గ్యాస్ కన్జ్యూమర్ నంబర్ తప్పుబడిన, లేక మీ గ్యాస్ కనెక్షన్ కి లింక్ అయి ఉన్న ఫోన్ నెంబర్ మార్పులు చేర్పులు చేసుకోవాలన్న ఈ యొక్క అవకాశాల్ని కల్పించారు. దీనిలో భాగంగా ఇంకా రెండు రోజులు మాత్రమే ఈ యొక్క అవకాశం ఉన్నట్టు తెలిసింది. సర్వే చేస్తున్న అధికారులు మీకు ఫోన్ చేస్తేనే మీ గ్యాస్ కనెక్షన్ నంబర్ గాని మొబైల్ నెంబరు గాని సరిగా లేదని అర్థం.సరిగా లేనివారికి సర్వే అధికారులు ఫోన్ చేసి మిమ్ములను పిలిపించుకొని మీ గ్యాస్ కనెక్షన్ నెంబరు మొబైల్ నెంబరు సరి చేస్తారు. ఈ కార్యక్రమంలో ప్రజాపాలన ఎంక్వయిరీ సిహెచ్ అనురాధ, కనకదుర్గ, సిహెచ్ గౌతమి, వి ఝాన్సీ, పాల్గొన్నారు.

## మోడీ మూడోసారి గెలిస్తే ప్రమాదమే




- **కక్ష సాధింపులో జాతీయ దర్యాప్తు సంస్థలు**
- **జల రాద్ధాంతం సమస్యకు పరిష్కారం కాదు**
- **సిపిఐ జిల్లా కౌన్సిల్ హేమంతరావు**

**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** మోడీ మూడోసారి అధికారంలోకి వస్తే దేశంలో ప్రజాస్వామ్య మనుగడ ప్రశ్నార్ధకమవుతుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. జరగబోయే ఎన్నికలే చివరి ఎన్నికలు అవుతాయని ఆ తర్వాత నియంతృత్వం అమలవుతుందని ఆయన తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా సమితి సమావేశం శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో పగడాల మల్లేష్ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన హేమంతరావు మాట్లాడుతూ బిజెపి నియంతృత్వ, ఏకపక్ష విధానాలను అవలంభిస్తుందన్నారు. గతంలో ఏ అధికార పార్టీ చేయని విధంగా విపక్ష మొత్తాన్ని పార్లమెంటు నుంచి బయటకు పంపించి చట్టాలలో మార్పు చేశారన్నారు. భారత సంహిత సవిదాన్ విద్యా చట్టాన్ని తీసుకు వచ్చారని ఈ చట్టం ద్వారా భారతదేశ చారిత్రిక పురుషులను విస్మరించి మతోన్మాద శక్తులకు పాఠ్యపుస్తకాల్లో స్థానం కల్పించారని హేమంతరావు ఆరోపించారు. ఇప్పటికే జాతీయ దర్యాప్తు సంస్థలు కక్ష పూరిత వైఖరిని అవలంభిస్తున్నాయని తమకు రాజకీయంగా గిట్టని వారిపై కక్ష తీర్చుకునేందుకు వీటిని ప్రయోగిస్తున్నారన్నారు. భారతరత్న అవార్డులను సైతం బిజెపి రాజకీయంగా వాడుకునేందుకు ప్రయత్నిస్తుందని అందులో భాగమే ఆర్ఎల్ పార్టీ బిజెపికి మద్దతు అని హేమంతరావు తెలిపారు. క్రమేపి విపక్ష పార్టీలను ఇబ్బందులకు గురి చేయడం ద్వారా తమ వైపుకు తిప్పుకుంటున్నారని ఈ క్రమంలోనే నితీష్ కుమార్ లాంటి వారు తిరిగి ఎన్డీఏ వైపు మొగ్గుతున్నారన్నారు. పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్లో విపక్షం, అధికార పక్షం రెండు బిజెపి వైపే ఉండడం దురదృష్టకర పరిణామమన్నారు. దక్షిణాదిన పాగా వేసేందుకు బిజెపి శత విధాలా ప్రయత్నిస్తుందని హేమంతరావు తెలిపారు. తెలంగాణలో సైతం 13 శాతానికి పైబడి ఓట్లు సాధించిన బిజెపి పార్లమెంటు ఎన్నికల తర్వాత తెలంగాణలో ఏదో చేయాలన్న తాపత్రయంతో ఉందని అందువల్ల పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి స్థానం దక్కనియ్యరాదన్న ధృఢ నిశ్చయంతో పని చేయాలన్నారు. ఇక తెలంగాణలో అధికార విపక్షాల మధ్య కృష్ణా జలాల రాద్ధాంతం నడుస్తుందని పరస్పర విమర్శలు, ఆరోపణలు సమస్యకు పరిష్కారం కాదని హేమంతరావు అన్నారు. కృష్ణా రివర్ బోర్డుకు ప్రాజెక్టులను అప్పగించడాన్ని సిపిఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. శాస్త్రీయ పద్ధతిలో గత కేటాయింపులను దృష్టిలో ఉంచుకుని పరిష్కారం చూపాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలుకు సంబంధించి రేషన్ కార్డును ముడి పెడుతున్నందున తొలుత కొత్త రేషన్ కార్డుల జారీ పై దృష్టి సారించాలని హేమంతరావు కోరారు. 16న జరిగే సార్వత్రిక సమ్మెలో సిపిఐ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రజా వ్యతిరేక విధానాలను నిరసించాలన్నారు. పార్టీ సంస్థాగత నిర్మాణం, కర్తవ్యాలను పూర్తి చేయాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ పార్టీ కార్యక్రమాలను, భవిష్యత్ కార్యాచరణను ప్రకటించగా సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, రాష్ట్ర కంట్రోల్ కమిటీ ఛైర్మన్ మహ్మద్ మౌలానా తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు జాతీయ దిన పత్రిక RNI . TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper



# పిల్లల కిడ్నాప్ వదంతులు నమ్మద్దు

- **బోనాల కిషన్ ఏసిపి వరంగల్**

**తరంగాలు/వరంగల్,బ్యూరో:** పిల్లలని కిడ్నాప్ చేస్తున్నారనే వదంతులు నమ్మకుడదని వరంగల్ డివిజన్ పోలీస్లు విజ్ఞప్తి చేశారు.ఈ మధ్య పిల్లల్ని కిడ్నాప్ చేసే గ్యాంగులు తిరుగుతున్నారని,పిల్లలకి చాక్లెట్,మత్తు పదార్థాలు ఇచ్చి కిడ్నాప్ చేస్తున్నారనే వార్తలు సోషల్ మీడియాలో ప్రచారం అవుతుంది.ఇలాంటి వదంతులు ప్రజలు ఎవరు నమ్మకూడదని అన్నారు.అంతేకాక సోషల్ మీడియాలో ఎవరైన ఉద్దేశపూర్వకంగా ఇలాంటి వదంతులను వైరల్ చేస్తూ ప్రజలను భయాభ్రాంతులకు గురి చేస్తే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రస్తుతం పిల్లల్ని కిడ్నాప్ చేసే గ్యాంగులు ఎలాంటివి లేవని,పిల్లల తల్లిదండ్రులు భయాందోళనలకు గురికావద్దని,ఒకవేళ ప్రజలు ఎవరైనా అపరిచిత వ్యక్తులను గుర్తించినచో వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## ఉత్తమ వివోఏను సన్మానించిన మహిళా సంఘాలు



**తరంగాలు/వర్ధన్నపేట:** ఇటీవల హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ చేతుల మీదుగా ఉత్తమ వివో ఏ అవార్డు స్వీకరించిన కోదాటి మంజులను శనివారం అయినవోలు మండలంలోని పంతిని గ్రామంలో గల శ్రీరామ్ వివో లోని ఝాన్సీ రాణి మహిళా సంఘం సభ్యులు పూల బోకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అంతేకాకుండా చిన్న సంఘాల సభ్యులు ఏకరూప దుస్తులను ధరించి రావడం ఉమ్మడి వరంగల్ జిల్లాకే తలమానికం అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ కార్యక్రమంలో ఆ సంఘాల లీడర్లు సింగారపు అనుష, ఐలపాక రమ్య, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఘనంగా తంబూరు దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు

- **కాంగ్రెస్ శ్రేణులు, పొంగులేటి అభిమానుల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు**





**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొ%శీ%గులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకుని శనివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, పొంగులేటి అభిమానుల ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల సేవాకార్యక్రమాలు నిర్వహించారు. కేక్ కటింగ్ లు నిర్వహించి వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఖమ్మంలోని క్యాంప్ కార్యాలయంలో కేక్ ను కట్ చేశారు. ఆయా ప్రాంతాల్లోని వృద్ధాశ్రమాలు, అనాథాశ్రమాలు, మానసిక వికలాంగుల కేంద్రాల్లో కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. పలు చోట్ల పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మంచితనం, కలుపుగోలు తనంతో అందరినీ సమన్వయం చేసుకునే తీరు దయాకర్ రెడ్డి సొంతమని కొనియాడారు. ప్రజలను అక్కున చేర్చుకునే ఆత్మీయ నేస్తంగా పొంగులేటి పక్షాన దయాకర్ రెడ్డి నిలవడం హర్షణీయమని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అనంతారం గ్రామ కాంగ్రెస్ మహిళా కమిటీ ఎన్నిక



**పర్వతగిరి/ఫిబ్రవరి10తరంగాలు :** పర్వతగిరి మండలంలోని అనంతారం గ్రామంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు మరియు వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మరియూ వరంగల్ జిల్లా మహిళ కాంగ్రెస్ అద్యక్షురాలు శ్రీమతి కర్నాటి పార్వతమ్మ అదేశాల మేరకు పర్వతగిరి మండల మహిళ కాంగ్రెస్ అద్యక్షురాలు మసాని సువర్ణ బిక్షపతి ఆధ్వర్యంలో అనంతారం గ్రామ మహిళ కాంగ్రెస్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు తెలిపారు. అనంతారం గ్రామ మహిళ కాంగ్రెస్ అద్యక్షురాలిగా జేరుపోతుల రజిని ఉపాద్యక్షురాలు బి మాధవి కార్యదర్శి మస్కాపురి సుభద్ర సహాయ్ కార్యదర్శి మేకిరి కవిత కోశాధికారి మెకిరి సుజాత ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

- **ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలి**



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:** అధికారులు శిక్షణ ను సద్వినియోగం చేసుకొని, ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా తహశీల్దార్లు, సెక్టార్ అధికారులకు, ఎన్నికల విధులు, డిస్ట్రిబ్యూషన్, రిషిప్షన్ కేంద్రాల నిర్వహణపై ఏర్పాటు చేసిన శిక్షణ, అవగాహనా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధికారులు పోలింగ్, పోలింగ్ యంత్రాల నిర్వహణపై పూర్తి అవగాహన కల్గి వుండాలన్నారు. పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్లపై ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటించాలన్నారు. మాక్ పోలింగ్, పోలింగ్ సందర్భంలో సాంకేతిక సమస్యలు ఎదురయినపుడు చేపట్టాల్సిన చర్యలపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు అసెంబ్లీ సెగ్మెంట్ల కేంద్రాల్లో వుంటాయని, రిషిప్షన్ కేంద్రం కౌంటింగ్ కేంద్రం వద్ద ఏర్పాటు ఉంటుందని అన్నారు. పోలైన ఇవిఎం ల రవాణా ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా మాత్రమే చేపట్టాలన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ కి ఒక కలర్ కోడ్ తో రవాణా సిబ్బందికి టీ షర్టులు ఇవ్వాలన్నారు. నివేదికను నిర్ణీత సమయంలోగా సమర్పించాలన్నారు.ఎన్నికల సంఘంచే జారీచేసిన హ్యాండ్ బుక్, పూర్తిగా చదివి, ఏ సమయంలో ఏం చేయాలి తూచ తప్పకుండా పాటించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రేయినర్లు శ్రీరామ్, మదన్ గోపాల్ లు పవర్ పాయిట్ ప్రజంటేషన్ ద్వారా అధికారుల విధులు, భాధ్యతలపై పూర్తి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా సంక్షేమ అధికారిణి సుమ, తహశీల్దార్లు, సెక్టార్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్పొరేటర్ ఎస్.కె ముస్తఫా జన్మదిన వేడుకలు

- **కాంగ్రెస్ శ్రేణులు, కులాలకు మతాలకు అతీతంగా ముస్తఫా యువసేన అభిమానుల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు**





**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:** నగరంలోని 57వ డివిజన్ కార్పొరేటర్ ఎస్.కె ముస్తఫా యువసేన ఆధ్వర్యంలో పుట్టిన రోజును పురస్కరించుకుని శనివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ముస్తఫా యువసేన అభిమానుల డివిజన్ వ్యాప్తంగా పలుచోట్ల సేవాకార్యక్రమాలు నిర్వహించారు.
రక్తదాన కార్యక్రమం వృద్ధులకి మహిళలకి అనేక మందికి నేత్ర కంటి చూపు పరీక్షలు జరిపించి అనేక మందికి కళ్ళజోదుని పంపిణీ చేశారు చదువుకునే స్కూల్ పిల్లలకి దంత సమస్యలు లేవనెత్తకుండా వారికి కావలసినటువంటి మెడిసిన్స్ మందు సామాగ్రి ఇచ్చారు. కేక్ కటింగ్ లు నిర్వహించి వారి అభిమానాన్ని చాటుకున్నారు. డివిజన్ క్యాంప్ క్యాంప్ కార్యాలయంలో కేక్ ను కట్ చేశారు. ఆయా ప్రాంతాల్లోని వృద్ధాశ్రమాలు, అనాథాశ్రమాలు, మానసిక వికలాంగుల కేంద్రాల్లో కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. పలు చోట్ల పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మంచితనం, కలుపుగోలు తనంతో అందరినీ సమన్వయం చేసుకునే తీరు ముస్తఫా అన్న సొంతమని కొనియాడారు. ప్రజలను అక్కున చేర్చుకునే ఆత్మీయ నేస్తంగా సీఎం రేవంత్ రెడ్డి రేణుక చౌదరి భట్టి విక్రమార్క శ్రీనివాసరెడ్డి. పక్షాన ముస్తఫా అన్న నిలవడం హర్షణీయమని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు జె.శ్రావణ్. దేవళ్ళ ప్రసాద్.కార్యకర్తలు, ముస్తఫా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి స్కీం సర్వేను పరిశీలించిన జెడ్పీ సీఈఓ



**పర్వతగిరి.ఫిబ్రవరి10 తరంగాలు:** మండలంలోని పలు పర్వతగిరి,వడ్లకొండ గ్రామాల్లో మహాలక్ష్మి స్కీం సర్వేను జెడ్పి సీఈవో రామ్ రెడ్డి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో భాగంగా గ్యాస్ సబ్సిడీ కోసం అప్లై చేసిన వారి వివరాలతో పాటు, గ్యాస్ కనెక్షన్ నెంబరు, గ్యాస్ కంపెనీ పేరు తదితర సమగ్ర వివరాలను యాప్ లో నమోదు చేయాలని సూచించారు.అనంతరంమండల కేంద్రంలోని పర్వతగిరిశాఖ గ్రంథాలయాన్ని సందర్శించి గ్రామ పంచాయతీ కొత్త భవనంలోకి మార్చాలని ఎంపీడీవో సంతోష్ కుమార్ కు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ సుశీల్ కుమార్, సెక్రెటరీ రఘు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీరామ నామస్మరణంతో మార్మోగిన ఖమ్మం రైల్వేస్టేషన్

**భక్తులకు ఆహారం పంపిణి చేసి రైలును ప్రారంభించిన వాసుదేవ రావు**



**తరంగాలు /ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** జిల్లా నుండి అయోధ్య రామమందిర దర్శనానికి బయలుదేరుతున్న భక్తులతో కిటకిటలాడిన ఖమ్మం రైల్వేస్టేషన్ దర్శనానికి వెళ్లే భక్తులను కలిసి తగు జాగ్రత్తలు, సూచనలను వివరించారు ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి దేవకీ వాసుదేవరావు. అనంతరం వాసుదేవరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ హయాంలో రామమందిర నిర్మాణం జరగడం చాలా గొప్ప విషయం అని, రాబోయే రోజులలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి మరింత భక్తులను అయోధ్య రామమందిర దర్శనానికి పంపించే బాధ్యత తీసుకుంటామని అన్నారు.తధానంతరం భక్తులకు ఆహారం పంపిణి చేస్తూ, పచ్చజెండాను ఊపి రైలును ప్రారంభించించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, సీనియర్ నాయకులు కొండేపల్లి శ్రీధర్ రెడ్డి, వివిధ మోర్చా అధ్యక్షులు, వివేకానంద కమిటీ సభ్యులు,భజరంగ్దళ్ కమిటీ సభ్యులు,హిందూవాహిని కార్యకర్తలు, బీజేపీ నాయకులు,బీజేపీ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నిఘా నీడలో పాత బస్టాండ్

- **ఖమ్మం టౌన్ ఏసీపీ హరికృష్ణ**



**తరంగాలు /ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:** నేరాల నియంత్రణకే సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఖమ్మం టౌన్ ఏసీపీ హరికృష్ణ తెలిపారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు పోలీసు,ఆర్టీసీ అధికారుల సమన్వయంతో ఖమ్మం పాత బస్టాండులో అవరణలో ఏర్పాటు చేసిన తొమ్మిది సీసీ కెమెరాలను ఆర్టీసీ డిపో మేనేజర్ బి.శ్రీనివాస్ రావుతో కలసి టౌన్ ఏసీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పాత బస్టాండు పరిసరాలలో నేరాలతో పాటు అసాంఘీక కార్యకాలాపాలపై నిఘా పెట్టేందుకు ఆర్టీసీ అధికారులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా నేరాలు జరిగిన సందర్భాలలో పోలీస్ దర్యాప్తుకు, నేరాలకు పాల్పడిన వ్యక్తులను పట్టుకోవడంలోఎంతోగానో దోహదపడుతుందన్నారు. ప్రధానంగా సీసీ కెమెరాలు వుంటే నేరస్థులు దొంగతనాలు చేసేందుకు వెనకడుగు వెస్తారని తెలిపారు. ప్రయాణికులు సైతం తమ బ్యాగ్ లు, విలువైన వస్తువులతో నిర్భయంగా ప్రయాణం చేస్తారని అన్నారు.మాదక ద్రవ్యాలు, గంజాయిని అరికట్టడానికి పోలీసు శాఖ ఆధ్వర్యంలో నగరంలో నిరంతరం నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో సిఐ ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

# కంటాత్మకూర్ సమ్మక్క-సారలమ్మా జాతర పనులను పరిశీలించిన వరంగల్ పార్లమెంట్ అస్పరెంట్ ఎంపీ మోసెస్ అనంద్ కుమార్



**తరంగాలు /నడికూడ:** నడికూడ మండలం కంటాత్మకూర్ గ్రామం లో మూడో అతి పెద్ద జాతరగా పిలుచుకునే కంటాత్మకూర్ సమ్మక్క -సారళమ్మ జాతర పనులను రామకృష్ణాపురం మాజీ సర్పంచ్ ఎరుకల లింగ మూర్తి మరియు కంటాత్మకూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్య క్షుడు పేరమాండ్ల మహేందర్ తో కలిసి పరిశీలించిన సెయింట్ పాల్స్ స్కూల్స్ అధినేత, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సి సెల్ కోఆర్డినేటర్, వరంగల్ పార్లమెంట్ అస్పరెంట్ ఎంపీ శ్రీ,మోసెస్ అనంద్ కుమార్. ఈ సందర్భంగా ఆనంద్ జాతర పరిసరాలు కలియ తిరిగి జాతర సంబంధిచిన పనులను అక్కడ ఉన్న వారితో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ అస్పరెంట్ ఎంపీ మోసెస్ అనంద్ కుమార్ మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు అన్ని విధాలుగా సౌకర్యాలు ఉండే విధంగా పరకాల ఎమ్మెల్యే శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి చోరువతో జాతర కమిటీ చైర్మన్ రాజి రెడ్డి మరియు వైస్ చైర్మన్ బరాబర్ వెంకటస్వామి పనులను దగ్గరుండి వీక్షిస్తున్నారని అక్కడక్కడ కొన్ని సమస్యలు పేర్కొనడం మా దృష్టికి వచ్చిందని వాటిని వెంటనే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని ఈ విధంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బిక్షపతి, మాజీ కంటాత్మకూర్ గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కంటాత్మకూర్ కుమారస్వామి, గ్రామ ఉపాధ్యక్షుడు పేరామాండ్ల మహేందర్, యువనేత కుమ్మరి నరేష్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబంను పరామర్శించిన బుర్ర దేవేందర్ గౌడ్



**తరంగాలు /నడికూడ:** నడికూడ మండలం నర్సక్కపల్లిగ్రామం వాస్తవ్యులు తంగెళ్ల రమణారెడ్డి మామగారు అయినటువంటి మాడ మల్లారెడ్డి నిన్న రాత్రి పరమపదించడం జరిగింది. విషయం తెలుసుకుని వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి, మనోధైర్యం కల్పించి అనంతరం భౌతికగాయానికి పూల మాల వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు జుంకజువ్వ కుమారస్వామి, మండల కోశాధికారి డా"తలగంప రాజు, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు గుర్రాల సాంబరెడ్డి, సీనియర్ నాయకులు తిప్పర్తి తిరుపతి రెడ్డి, బుర్ర సురేందర్ గౌడ్, ముంజ విజేందర్ గౌడ్, కేశిరెడ్డి రమణారెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం పంపిణీ



**తరంగాలు /పరకాల:** మాదారం అభివృద్ధి కమిటీ, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మాదారం వాస్తవ్యులు మందసారమ్మ మృతి చెందడంతో మృతురాల కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదారం ఆ భివృద్ధి కమిటీ చైర్మన్ పసుల నాగరాజు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు నాగెల్లి సంతోష్, బుస్స చిన్న భద్రయ్య 10వ వార్డు కౌన్సిలర్ పసుల లావణ్య రమేష్, గూడెలి సదన్ కుమార్, గూడెలి నాగేంద్ర బాబు, జిల్లెల రజినీకాంత్, కవిరాజు, కన్నం సుధాకర్, జిల్లెల అనిల్, బుస్స శివశంకర్, దాసరి రమేష్, ఎడ్ల అరవింద్, పసుల నాగేంద్రబాబు పసుల కృష్ణ, అంతడుపుల రామకృష్ణ, బోట్ల గణేష్, తదితరులు పాల్గొన్నారు

# నిజ నిర్ధారణ కమిటీ వేసి అర్హులైన జర్నలిస్టులకు ఓటు హక్కు కల్పించాలి

- రెండు రోజుల్లో పరకాల ప్రెస్ క్లబ్ ఎన్నికలంటూ హడావిడి..
- అర్హులైన జర్నలిస్టులకు మొండి చెయ్యి..
- జిల్లా నాయకులకు వినతి పత్రాలను ఇచ్చిన వర్కింగ్ జర్నలిస్టులు..
- నిబంధనలకు విరుద్ధంగా జరిగే ఎన్నిక జరగదు. ఐ జే యు జిల్లా ప్రధాన కార్యదర్శి..




**తరంగాలు/ పరకాల:** హనుమకొండ జిల్లా పరకాల ప్రెస్ క్లబ్ ఎన్నికలు అంటూ కొంతమంది జర్నలిస్టులు హడావిడి చేస్తున్నారు. జిల్లా యూనియన్ సంఘాలు ఐజేయు, ఎన్ హెచ్ 143, సంఘాల నుండి సభ్యత్వాలు స్వీకరించిన వారికి కూడా చోటు కల్పించకుండా అదేవిధంగా గతంలో పరకాల ప్రెస్ క్లబ్ నుండి సభ్యత్వం తీసుకున్న వారికి కూడా ఓటు హక్కు కల్పించకుండా వారి ఇష్టారీతిన నిర్వహించేందుకు సిద్ధపడ్డట్లు కొంతమంది జర్నలిస్టులు ఆరోపిస్తున్నారు. అసలు విషయం ఏమిటంటే గతంలో జర్నలిస్టులు పరకాల ప్రెస్ క్లబ్ కు యూట్యూబ్ ఛానల్స్, పిడిఎఫ్ పత్రికల జర్నలిస్టులకు ప్రవేశం లేదంటూ ఏకంగా వాల్ పోస్టర్ రాశారు. అందులో భాగంగా యూట్యూబ్ పిడిఎఫ్ పత్రికల జర్నలిస్టులు ఒక వేదికగా ఏర్పడి డిజిటల్ మీడియా పాయింట్ ఏర్పరచుకొని వార్తలు సేకరిస్తున్నారు. ఈ విధానం కొంతమంది జర్నలిస్టులకు నచ్చక వీరిని ఎలాగైనా ఇబ్బందులకు గురిచేయాలని ఉద్దేశంతో వారికి ఓటు హక్కును కల్పించకుండా అడ్డుకుంటున్నారు అనే ప్రచారం జరుగుతుంది. ఇప్పటికైనా హనుమకొండ జిల్లా రెండు యూనియన్ బాధ్యులు చొరవ తీసుకొని అర్హులైన జర్నలిస్టులకు ఎన్నికల్లో ఓటు హక్కును కల్పించే విధంగా చేయాలని పలువురు జర్నలిస్టులు కోరుతున్నారు. అదేవిధంగా వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులకు, రెండు యూనియన్ల అధ్యక్ష కార్యదర్శులకు, పరకాల ప్రెస్ క్లబ్ నిజ నిర్ధారణ కమిటీ వేసి అర్హులైన జర్నలిస్టులకు ఓటు హక్కు కల్పించాలని వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. వరంగల్ జిల్లా ఐజేయు ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్ సానుకూలంగా స్పందిస్తూ ప్రెస్ క్లబ్ ఎన్నిక వరంగల్ ప్రెస్ క్లబ్ బై లా ను అనుసరించే జరకుంటే దానిని రద్దు చేసి నూతన ఐజేయు కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు.

# కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- సమస్యల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న యూనివర్సిటీ అధికారులు
- ఎస్ఎఫ్ ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్



**తరంగాలు/ పరకాల:** కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. శనివారం రోజున రాత్రి 8 గంటలకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కామన్ మేస్ ను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ అన్నంలో తింటుంటే చిన్న చిన్న రాళ్లు వస్తున్నాయన్నారు. అలాగే మెనూ ప్రకారం కూరలు వండడం లేదన్నారు. అంతేకాకుండా ఒక్కొక్కసారి అన్నం సరిగా ఉడకడం లేదన్నారు. ఒక్కొక్క రోజు రాత్రి 8 గంటల 30 నిమిషాలకే అన్నము కూరలు అయిపోతున్నాయి అన్నారు. ఒక్కొక్క రోజు విద్యార్థులు పస్తులు ఉండవలసి వస్తుందన్నారు. గతంలో కూడా ఈ సమస్యలపై యూనివర్సిటీ అధికారులకు చెప్పడం జరిగిందన్నారు. విద్యార్థుల సమస్యల పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా యూనివర్సిటీ అధికారులు విద్యార్థుల సమస్యలను పట్టించుకోని పరిష్కరించాలన్నారు. లేదంటే యూనివర్సిటీలో ఉద్యమాలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ విద్యార్థులు ప్రదీప్ సాయి, కుమార్, అఖిల్, శ్రీకాంత్, రాజ్ కుమార్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం

- ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు..



**తరంగాలు /ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా మధిర :** జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ఆధ్వర్యంలో శనివారం మధిర లో ముఖ్య నాయకుల సమావే శం నిర్వహించారు. ఈ సందర్భంగా లింగాల కమల్ రాజు మాట్లాడుతూ ఈ నెల 13 న సాయంత్రం 3:00 గంటలకు నల్లగొండ లో జరగనున్న కృష్ణానది జలాలలో తెలంగాణ హక్కుల పరిరక్షణ కోసం భారత రాష్ట్ర సమితి అధ్వర్యంలో, రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అధ్వర్యంలో లో జరగనున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మధిర నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో వివిధ హెూదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు హాజరైనారు.

## ప్రజా పాలన, ప్రజా ప్రభుత్వం పనితీరుకు నిదర్శనం బడ్జెట్ : ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తరంగాలు:** రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ఉందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం లెక్కా దుబారా ఖర్చులకు, డాంభికాలకు వెళ్లకుండా వాస్తవ పరిస్థితులకు అద్ధం పట్టిందని తెలిపారు. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి గానూ మొత్తం 2,75,891 కోట్లుతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని చెప్పారు. బడ్జెట్‌లో సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసింది. ఆరు గ్యారంటీల అమలులో భాగంగా బడ్జెట్‌లో ఆయా రంగాలకు పెద్ద పీఠ వేశారని చెప్పారు. ఆరు గ్యారంటీల అమలకు బడ్జెట్‌లో 20 శాతానికి పైగా అంటే 53,196 కోట్ల నిధులు కేటాయించిందని సంతోషం వ్యక్తం చేశారు.

## అక్కపై హత్యాయత్నానికి పాల్పడ్డ వ్యక్తి అరెస్ట్



**తరంగాలు/తోర్రుర్:** తోడబుట్టిన అక్క పై హత్యాయత్నానికి పాల్పడ్డ వ్యక్తి ని శనివారం అరెస్ట్ చేసినట్లు తొర్రూరు ఎస్సై జగదీష్ తెలిపాడు.ఎస్సై జగదీష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.తోరూర్ మండలం మాటేడు గ్రామానికి చెందిన మహంకాళి వెంకన్న తండ్రి బిక్షం అనే వ్యక్తి తన సొంత అక్క అయిన దూడపాక ఉప్పలమ్మ ను ఈ నెల 6వ తేదీ సాయంత్రం మద్యం సేవించడానికి డబ్బులు అడిగితే ఇవ్వకపోవడం తో మాటువేసి మాటేడు ఎస్సీ కాలనీ అంబేద్కర్ బొమ్మ వద్ద గొడ్డలితో మెడపై నరికి హత్య ప్రయత్నం చేశాడు. దూడపాక ఉప్పలమ్మ పై హత్యా ప్రయత్నం చేసిన మహంకాళి వెంకన్న ను శనివారం అరెస్టు చేసి రిమాండ్ చేయడం జరిగిందని ఎస్సై జగదీష్ తెలిపారు.

## నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్‌ని సన్మానించిన సమన్వయ కమిటీ సభ్యులు



**తరంగాలు/ పరకాల:** శనివారం రోజున పరకాల నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఐ ని పరకాల పట్టణ సమన్వయ కమిటీ సభ్యులందరూ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పరకాల పట్టణ అధ్యక్షుడు కొయ్యాడ శ్రీనివాస్, కోలుగురి రాజేశ్వర్ రావు, చిన్నాల గోనాలు, మహమ్మద్ రంజాన్ అలీ, ఒంటేరు రామ్ మూర్తి, ఈర్ల చిన్ని, బుర్ర రాజమౌళి, బొచ్చు శ్రీధర్, మహమ్మద్ షఫీ, మహమ్మద్ అష్రఫ్, మహమ్మద్ హాజీ, మహమ్మద్ సాదిక్ పాషా, మహమ్మద్ సిద్ధిక్, పసుల నాగరాజు, గొట్టే రమేష్, బొచ్చు రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గీసుకొండ నూతన సీఐని కలిసిన కాంగ్రెస్ మండల నాయకత్వం



**తరంగాలు /సంగెం :** గీసుకొండ మండలం పోలీస్ స్టేషన్ కు కొత్తగా వచ్చిన సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబూలాల్ ని కాంగ్రెస్ మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అల్లం. మర్రెడ్డి మండల అధ్యక్షులు, తుమ్మలపల్లి. శ్రీనివాస్ జిల్లా నాయకులు, సాయిలి. ప్రభాకర్, కొమ్ము. శ్రీకాంత్ మండల ప్రధాన కార్యదర్శి కుసం. రమేష్ నాగరాపు. స్వామి మనుగొండ గ్రామ అధ్యక్షులు కందికొండ. రాజు మాదాసి. రాంబాబు గ్రామ కార్యదర్శి అనిల్ గాడిదల బంధాలు మహేందర్ కమలాకర్ సూరయ్య కనకయ్య తదితరులు పాల్గొన్నారు.